## క్లుప్తంగా

### 25 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 25 మంది వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమాన విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శని, ఆదివారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 25 మందిని అదుపులోకి తీసుకొని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 24 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేలు, మరో వ్యక్తికి రూ.3 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

### బెల్లంపౌడర్ పట్టివేత

జహీరాబాద్: కర్ణాటక నుంచి రాష్ట్రంలోకి అక్రమంగా బెల్లం పౌడర్‌ను తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ సమీపంలోని అల్గోల్ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలను సోమవారం తనిఖీ చేస్తుండగా డీసీఎంలో 12వేల కిలోల బెల్లం పౌడర్, 10 కిలోల పటిక లభించినట్లు పేర్కొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో సీఐ రమేష్‌రెడ్డి, ఎస్‌ఐలు రమేష్, గిరి అంజయ్య, విశ్వనాథ్, హెడ్ కానిస్టేబుళ్లు యాదయ్య, హలీం, ప్రభు, కానిస్టేబుళ్లు శంకర్‌నాయక్, గోపాల్ పాల్గొన్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ

జహీరాబాద్: ఈ నెల 11న ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించనున్నట్లు ఎంఆర్‌పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి తెలిపారు. నాయకులు అబ్రహం మాదిగ, చిరంజీవి, ఉల్లాస్, సుకుమార్, జయరాజ్, అగస్టిన్ పాల్గొన్నారు.

### ‘ఎన్నికల బరిలో ఉంటా’

హత్నూర(సంగారెడ్డి): కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తన వెంటే ఉన్నారని, ఈ నెల 8న ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ స్పష్టం చేశారు. హత్నూర మండల పరిధిలోని సాదుల్లానగర్ గ్రామ శివారులోని వ్యవసాయక్షేత్రంలో గాలి అనిల్ కుమార్ తన అనుచరులతో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని ఎవరూ ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం చేసి ఎమ్మెల్యేగా గెలవడమే తన లక్ష్యమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ, నర్సాపూర్ మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

### మద్యం పంపిణీని అరికడదాం

జోగిపేట(అందోల్): అక్రమంగా మద్యం పంపిణీ చేసినా, నిలువ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని జోగిపేట ఎక్సైజ్ సీఐ సుబ్రమణ్యం హెచ్చరించారు. కల్తీ మద్యం అక్రమ సరఫరా, నిలువల పై ప్రజలు సమాచారం అందించాలని కోరారు. కమిషనర్ ఆఫీస్ టోల్‌ఫ్రీ నెంబర్ 1800 4252523 నెంబర్‌కు సమాచారం అందించాలని లేదా జోగిపేట ఎక్సైజ్ స్టేషన్ నెంబర్ 87126 58916 కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

- విచారణ అనంతరం చర్యలు తీసుకుంటాం
- డీఎల్‌పీఓ సతీశ్‌రెడ్డి



పంచాయతీ మండల అధికారి హరిశంకర్ నుంచి వివరాలు తెలుసుకుంటున్న డీఎల్‌పీఓ సతీశ్‌రెడ్డి

పటాన్‌చెరుటౌన్: అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని డీఎల్‌పీఓ సతీశ్‌రెడ్డి హెచ్చరించారు. పటాన్‌చెరు మండల పరిధిలోని పోచారం గ్రామ శివారులోని సర్వే నెంబరు 62 వాగు వెంబడి ఉన్న ప్రభుత్వ భూమి, బఫర్ జోన్‌లో నిర్మిస్తున్న 15 అక్రమ నిర్మాణాలను డీఎల్‌పీఓ సతీష్‌రెడ్డి, పంచాయతీ మండల అధికారి హరిశంకర్‌గౌడ్‌లతో కలిసి జేసీబీలతో సోమవారం కూల్చివేయించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ ఇంకా 15 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. 2, 3 రోజుల్లో నిర్మాణాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అందజేయాలని అధికారులకు సూచించారు. డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో విచారించిన అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కూల్చివేయకపోతే బుల్డోజర్లు దింపుతాం...**

పోచారం వాగును ఆనుకొని ప్రభుత్వ భూమిలో అధికార పార్టీ నాయకుడు అతని అనుచరగణం అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ ఆరోపించారు. నిర్మాణాలు చేపడుతున్న ఇళ్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే విచారణ జరిపించి అక్రమ నిర్మాణాలను చేపట్టినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంటింటా ముమ్మర ప్రచారం

మునిపల్లి(అందోల్): ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ అన్నారు. మండలంలోని బుస్సారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ వెంకట్‌రాములుతో పాటు మరి కొందరు సోమవారం దామోదర రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష దామోదర అధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, నాగేశ్, వెంకట్‌రాములు, కన్నా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ హయాంలోనే ప్రాజెక్టులు పటిష్టం**

సంగారెడ్డి: కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు పటిష్టంగా ఉన్నాయని ఆ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ అన్నారు. చౌటకూర్ మండలంలోని సరాఫ్‌పల్లి ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, నిజాంసాగర్, సింగూర్ ప్రాజెక్టు వంటి ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి ఎండ్లు గడుస్తున్నా నేటికీ చెక్కుచెదరలేదన్నారు. కానీ.. బీఆర్‌ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం మాత్రం నాలుగేళ్లకే కుంగిపోవడం విచారకరమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటమి తప్పదన్నారు. అనంతరం బీఆర్‌ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పుల్కల్, చౌటకూర్ మండలాల అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, ఉపాధ్యక్షుడు తలారి అంజయ్య, సీనియర్ నాయకులు సుభాష్‌రెడ్డి, సార గోవర్ధన్, పర్కల రాంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ హామీలను నమ్మొద్దు**

సంగారెడ్డి టౌన్: బీఆర్‌ఎస్ హామీలను నమ్మి మోసపోవద్దని సంగారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరాములు అన్నారు. మండల పరిధిలోని ఇరిగిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డికి మద్దతుగా సోమవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డి గెలుపు ఖాయమని, ప్రజలంతా జగ్గారెడ్డికి మద్దతుగా ఉంటూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో తాళ్లపల్లి సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఇరిగిపల్లి ఉపసర్పంచ్ నవీన్, కాంగ్రెస్ నాయకులు బక్కబలరాం, సాయిమధు, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

**రాఘవాపూర్‌లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి తదితరులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేరుస్తామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**14వ వార్డులో కాంగ్రెస్ నాయకుల ప్రచారం..**

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట పట్టణంలోని 14వ వార్డులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పట్నం సుభాష్, మాజీ కౌన్సిలర్ రాయపాడ్‌రమేష్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం**

జహీరాబాద్: ప్రజాసమస్యల పరిష్కారంలో బీఆర్‌ఎస్ విఫలమైందని కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉజ్వల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాబోయేదీ బీజేపీ ప్రభుత్వమే**

జిన్నారం(పటాన్‌చెరు): రాబోయేదీ బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో సోమవారం జైరామ్ అనే నినాదంతో శ్రీరామనగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నందీశ్వర్‌గౌడ్ సతీమణి సంధ్య, కూతురు అనిషాగౌడ్, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు మేఘనరెడ్డి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు స్రవంతిరెడ్డి, మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి రోహిత్‌సింగ్, నాయకులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన మహిళలు**

జహీరాబాద్: పట్టణంలోని బాగారెడ్డిపల్లి కాలనీకి చెందిన పలువురు మహిళలు కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాయికోడ్(అందోల్): కాంగ్రెస్ అభ్యర్థి దామోదరను గెలిపించాలని సర్పంచ్ కేదారినాథ్‌పాటిల్ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర రాజనర్సింహను గెలిపించాలని కోరుతూ రాయికోడ్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు అశోక్ పాటిల్, సతీష్‌కులకర్ణి, వెంకటేశం, అంజన్న, నర్సింహులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగుపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త సుధారాణి

జోగిపేట (అందోల్): ఏరువాక కేంద్రం సంగుపేట వారి ఆధ్వర్యంలో పత్తి పంట సాగుపై వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీన్ని పెంచాల్సిన అవసరం ఉందని రైతులకు సూచించారు. అధిక సాంద్రతలో యాంత్రీకరణతో పత్తి విత్తుకోవచ్చని, దీంతో మొలక మంచిగా వచ్చి పంట ఏపుగా వస్తుందన్నారు. అధికసాంద్రత పత్తి సాగు వలన గులాబీ రంగు పురుగును నివారించి పత్తి పంట ఒకేసారి చేతికి వస్తుందని తెలిపారు. అనంతరం వరి విభాగం శాస్త్రవేత్త వెంకన్న మాట్లాడుతూ యాసంగిలో వేసుకోదగిన వరి రకాల గురించి తెలిపారు. విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని, ఎరువుల వాడకం గురించి, అధిక దిగుబడులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఉమారెడ్డి, సంధ్యా, వీరన్న, ఓం ప్రకాశ్, అశ్విని, విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

రాయికోడ్(అందోల్): మండలంలోని సింగితం గ్రామానికి చెందిన రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎండి.సుల్తాన్ తన అనుచరులతో కలిసి మంత్రి హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ నేత తన్వీర్ సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి హరీశ్‌రావు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట నాయకులు నర్సింగ్‌రావు, తుల్జయ్య, ఎండి.మోయిన్, యూసుఫ్ పటేల్, షరీఫ్ పటేల్, విఠల్, రాజు, యాదుల్, ముజీబ్, మస్తాన్, నజీర్, అలీ ఉన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవిందర్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, మైనార్టీ క మిషన్ చైర్మన్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో..**

జహీరాబాద్: ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు

### కేసీఆర్ పాలనతోనే సురక్షితం

పుల్‌కల్(అందోల్): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ అన్నారు. పుల్‌కల్, మిన్‌పూర్, గొంగ్లూర్ గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి, బీఆర్‌ఎస్ నాయకులు మహేష్ బాబు, గోవర్దన్‌గౌడ్, రాజు పాల్గొ న్నారు.

**జోగిపేటలో..**

జోగిపేట(అందోల్): బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చంటి రాహుల్‌కిరణ్ అన్నారు. జోగిపేట శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 1, 2వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో అందోల్– జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్‌చైర్మన్ ప్రవీణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సార శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలీస్‌స్టేషన్‌కు స్కూల్ పంచాయితీ

పటాన్‌చెరు టౌన్: ఒక ప్రైవేట్ స్కూల్లో విద్యార్థుల మధ్య జరిగిన గొడవ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో డీఈఓ విచారణకు ఆదేశించారు. ఈ ఘటన పటాన్‌చెరు పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక శాంతినగర్ కాలనీలోని ఒక ప్రైవేట్ స్కూల్లో ఓ బాలికకు గాయాలయ్యాయి. అయితే ఓ బాలుడు కొట్టడంతోనే గాయపడిందని పాఠశాల యాజమాన్యం గుర్తించింది. అయితే బాలుడి కుటుంబ సభ్యులు ఎల్‌కేజీ చదువుతున్న బాలుడు ఎలా కొట్టగలడని పాఠశాల యాజమాన్యంతో వాదనకు దిగారు. ఈ విషయంపై సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్‌తో వాగ్వాదం జరిగింది. గొడవ పెరగడంతో ప్రిన్సిపాల్ పోలీసులకు ఫోన్‌చేయడంతో ఆ పంచాయితీ పోలీసుస్టేషన్‌కు చేరింది. చివరికి రెండు వర్గాలు పోలీస్‌స్టేషన్‌లో రాజీ కుదుర్చుకున్నారు. అయితే ఈ వార్త సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో ఈ విషయంపై విచారించాలని డీఈఓ వెంకటేశ్వర్లు ఎంఈఓ రాథోడ్‌కు ఆదేశించారు. నివేదికను జిల్లా విద్యాధికారికి పంపుతామని ఎంఈఓ తెలిపారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వెంకటరావు(38) బతుకుదెరువు కోసం 10నెలల క్రితం అమీన్‌పూర్ మండల పరిధిలోని బీరంగూడ కొచ్చి బాలాజీ కన్వెన్షన్ హాల్ సమీపంలో శ్రీను అనే వ్యక్తి నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ వద్ద వాచ్‌మెన్‌గా గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 2వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటరావు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతుకుతుండగా బీరంగూడ వైన్స్ వద్ద మద్యం తాగి తలకు తీవ్ర గాయాలతో పడిపోయి ఉన్నాడు. వెంటనే అతడిని చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి భార్య రామలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అరుణాచలగిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

సంగారెడ్డి టౌన్: తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదర్శనకు సంగారెడ్డి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్టు సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25నుంచి సాయంత్రం 6 గంటలకు సంగారెడ్డి నుంచి అరుణాచలం వయా హైదరాబాద్ నుంచి బస్సు అరుణాచలం బయలుదేరుతుందన్నారు. ఏపీలోని కాణిపాకం విఘ్నేశ్వర, వేలూరులోని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం 26న రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. తిరిగి 27న సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 28న జోగులాంబ శక్తిపీఠం దర్శనం చేసుకుని సాయంత్రం 6 గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందన్నారు. ఒక్కొక్కరికి టూర్ ప్యాకేజీ రూ.4,100 ఉంటుందన్నారు. సంస్థ అధికార వెబ్సైట్ ద్వారా trrtconine.inలో రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. బస్టాండ్‌లతో పాటు రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226267, 7382831381, ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

### బీజేపీలో చేరిక

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల పరిధిలోని దామర్‌చెరువు గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీ అభ్యర్థి జన్‌వాడే సంగప్ప ఆధ్వర్యంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సంగప్ప మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్త చేశారు.

**ఖేడ్ గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తాం**

కంగ్టి(నారాయణఖేడ్): నారాయణఖేడ్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరేస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జనవాడే సంగప్ప ధీమా వ్యక్తం చేశారు. కంగ్టిలోని సిద్దేశ్వర ఆలయంలో సోమవారం అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలకు సహకారం

సంగారెడ్డి టౌన్: ప్రభుత్వ పాఠశాలలకు మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామని ఆ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మెడ్వాన్ సంస్థ కార్యాలయంలో 13 మంది ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మోడల్ స్కూల్ కాన్సెప్ట్‌తో అభివృద్ధి జరిగేవిధంగా సహాయ, సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు.



### ఓటుహక్కును వినియోగించుకోండి




ఐ ఓట్ ఫర్ షూర్ అని రోడ్డుపై రాసి అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆర్వో శ్రీధర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో ఓటుహక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఓట్ ఫర్ షూర్ అని రోడ్డుపై రంగులతో రాసి ప్రజలకు అవగాహన కల్పించారు.

### ‘కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు దక్కవు’


మునిపల్లి(అందోల్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా దక్కవని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఖమ్మంపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు బెంబేలెత్తున్నారని తెలిపారు. అందోల్‌లో రెండోసారి చంటి క్రాంతికిరణ్ తప్పనిసరి ఎమ్మెల్యేగా గెలుస్తారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నరేష్, మల్లేశం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్రంలో డిగ్రీ, పీజీ తరగతులను బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

# ప్రజలే నా బలం, బలగం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- పార్టీలోకి జోరుగా చేరికలు
- కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సపానదేవ్

పటాన్‌చెరు: ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ సపానదేవ్ చేరికతో బీఆర్‌ఎస్ పార్టీకి పటాన్‌చెరు నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన ఆయన నివాసానికి సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వారిద్దరూ చర్చించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో టీడీపీ మాజీ అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సపానదేవ్ బీఆర్‌ఎస్‌లో చేరడం సంతోషకరమన్నారు. వారి అనుభవం ప్రజలకు, పార్టీకి ఎంతో సహకరిస్తుందన్నారు. అనంతరం సపానదేవ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని దశాబ్ద కాలంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించడానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకుడు దశరథ్‌రెడ్డి, భిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, అఫ్జల్ పాల్గొన్నారు.

**ప్రచారంలో కుటుంబ సభ్యులు**

పటాన్‌చెరు: బీఆర్‌ఎస్ పార్టీ పటాన్‌చెరు అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు సైతం ప్రచారంలో పాల్గొనడం విశేషం. ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి, కుమార్తె కోలాన్ రాజేశ్వరి చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నకోడలు పల్లవివిక్రమ్‌రెడ్డి, తమ్ముడి కుమారులు గూడెం సంతోష్‌రెడ్డి, సందీప్‌రెడ్డి ప్రతిరోజు వివిధ గ్రామాలు, కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఓటేయాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

**పార్టీలోకి 200 మంది యువకులు**

పటాన్‌చెరు: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నియోజకవర్గంలో కారు ప్రచారం జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సీనియర్ నాయకులు, యువకులు, కార్యకర్తలు వందలాదిగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. ఆదివారం రాత్రి పటాన్‌చెరులో ఏర్పాటు చేసిన సమావేశాల్లో చిట్కుల్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు దస్తగిరి హనుమంతు, రవి యాదయ్య, వెంకటేశ్, ముత్తంగి గ్రామ పరిధిలోని డీఎస్ కాలనీ వాసులు, పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు రాకేశ్ తదితరులు తమ బృందాలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని రూ.9 వేల కోట్లతో అభివృద్ధి చేశానని తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, చిట్కుల్ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాణిక్య ప్రభు, శ్రీధర్‌చారి, మేరాజ్‌ఖాన్, ఆంజనేయులు, దుర్గయ్య, వెంకటేశ్, భుజంగం, వీరాస్వామి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చూసి ఆశీర్వదించండి**

రామచంద్రాపురం (పటాన్‌చెరు): పదేళ్లుగా జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ప్రచార సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు అడుగడుగునా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్లో జరిగిన సమావేశంలో తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు నవారి జైపాల్‌రెడ్డి, కొల్లూరు గ్రామానికి చెందిన బోడ సుధాకర్, రమేశ్ రాములు, భిక్షపతి, లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం, అంబేద్కర్ యూత్, తండావాసులు సుమారు 500 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి రావాలన్న లక్ష్యంతో అసత్యాలను చెబుతూ ప్రజలను మోసగిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు లచ్చిరాంనాయక్, బాబ్జి, నాగ రాజు, కొమరయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీపాల్, జ్యోతి శ్రీకాంత్‌రెడ్డి, చిట్టి ఉమేష్, మాజీ ఎంపీటీసీ నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సెటిలర్స్ అభివృద్ధే లక్ష్యంగా..

రామచంద్రపురం(పటాన్‌చెరు): నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్‌లో జరిగిన రాయలసీమ, ఆంధ్ర యాదవుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా బీఆర్‌ఎస్ పనిచేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, పుష్పనగేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాజీ కార్పొరేటర్ అంజయ్య యాద వ్, బీఆర్‌ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి, కుటుంబ సభ్యులు



యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మహిపాల్ రెడ్డి